3. ములపైఁ బెట్టి–[2]కళ లీను [3]ధవళ వస్త్రములు–గట్టంగ నిచ్చి = [4]చెలువుగ మరి వా –రల చేతుల లో– పల విజయార్థపు – [5]బర్ణము లొసఁగి స– కల దూతలు భ – క్తులతో గూడి వి – మల పీఠము ముం –గల నిలువంబడి – [6]పొలువగఁ దమ దే – వునకును గ్రీస్తున – [7]కెలమిని స్తోత్రము – బలఘన [8]మనిశము = కలుగును గాకని – పలికి నుతించిరి ॥ఎంతో॥

4. పరిశుద్ధవంతు లప్పుడు – శాశ్వతానంద – భరితులై వీణెలు ధరియించి – పాటులు బాడుచును – గురురాయఁడైన తమ ప్రభుని – గుణములు వర్ణించి = కరుణను నీ ర – క్తముచే మము నం – దఱి ధరణింగల – నరవంశస్థుల – తరములలో నుం – డరుదుగ దేవుని – కొఱకుఁగదా మముఁ – గొనియుంటిని యని – మురువుగ నిఁక దే – వుని – కొఱకుఁగదా మముఁ – గొని యుంటిని యని – మురువుగ నిఁక దే – వుని సముఖంబున – దొరలను నర్చక వరులఁ జేసితివి = ధర నేలుదు మిఁక – సరియని మ్రొక్కిరి ॥ఎంతో॥

– పురుషోత్తము చౌదరి

## 503 పరలోక భాగ్యము

రా –జంఝూటి తా–ఏక

పరములోన బరములోనఁ – పాప మేమి లేదుగా = నరయ దానిఁ గోరు వారి – కాశ యిందు లేదుగా ॥పరములోన॥

1. [9]వృద్ధ సర్ప మనెడు వాని – సుద్ధు లందు లేవుగా = సద్దులేని చోట నెపుడు – స్వామి సేవ గల్గుగా ॥పరములోన॥

2. ఎల్ల రోగ శ్రమలు మనకు – నీ స్థలంబులోనెగా = కల్లగాదు క్రీస్తు మనకుఁ – గంటి నీళ్లు దుడుచుఁగా ॥పరములోన॥

3. అంధకారమైన కార్యము – లా స్థలమున లేవుగా = సందె వెలుఁగు వెలుగు నట్లు – స్వామి సన్నిధి యుండుఁగా ॥పరములోన॥

4. దొంగవాని వలన మనకు – దోపు లేమి లేవుగా = యంగలార్పుఁ దీర్చి క్రీస్తుఁ – ఆశ్రయముగ నిల్చుఁగా ॥పరములోన॥

5. అన్నపానములందు మనకు – నాశ యేమి లేదుగా = కన్న తండ్రి కన్న మిగుల – ఘనుని ప్రేమ గల్గుగా ॥పరములోన॥

– గొల్లపల్లి నతానియేలు

[1]చక్కగా. [2]ప్రకాశములు ఇచ్చు. [3]తెల్లని. [4]బాగుగా. [5]ఆకులు. [6]చక్కగా. [7]లెస్సగా. [8]నిత్యము. [9]ప్రాచీన



## 504 పరిశుద్ధుల ప్రకాశత

రా –మారువ (చాయ : నీ కన్న యిక వేరె) తా–త్రిపుట

పరిశుద్ధి పరిశుద్ధి – పరిశుద్ధి యని వినఁ – బడు పుర మదిగో – పద పదరే ప్రియులారా = పరమేశ్వరుని చేతఁ – బరిపాలనముఁ గల్గి – చిరమై భాసురమై – సు – స్థిరమై సుందరమైన ॥పరిశుద్ధి॥

1. [1]రవితోను [2]కుముదబాం – ధవుతోను మఱి దీప –[3]చ్ఛవితోను దాని కవ –సర మింతలేదు = [4]అవిరతమునఁ గ్రీస్తుఁ – డందుండుఁ [5]ప్రభతో [6]సం – స్తవమై [7]వైభవమై యు – త్సవమై వెల్గుచు నుండుఁ ॥పరిశుద్ధి॥

2. గొందయైన మఱియే యా – పదయైన దగయైన – మొదలే లేకుండు న ప్పుర వాసు లందు = మృదు జీవోదకము ల – ర్మిలి నిరంతర మిచ్చు – గుదురుగ నెదురుగఁ – గూర్చుండి యువరాజు ॥పరిశుద్ధి॥

3. ప్రభు కృపాసనములో పలినుండి ప్రవహించి – శుభమైన నది యుండి సుఖమిచ్చు నచట = నుభయ తీరములందు – నుండు వృక్షములు సౌ – రభదీప్త శుభములై – రక్షా ఫలము లిచ్చు ॥పరిశుద్ధి॥

4. జననంబు మరణంబు – సంసార సుఖబాధ – లనుభవించుట గల్గ – దా పురమునందు = మును నీతి కొఱ కాప – దను బొందు తనవారి – కనునీ ళ్లన్నియు దుడుచు – మన దేవుఁ డందుండి ॥పరిశుద్ధి॥

5. వెలకంద రాని ని – శ్చలమైన ఘన జీవ – [8]విలపత్కిరీటము – ల్గల వప్పుర మునఁ = బిలిచి నప్పుడె విభుని – పెండ్లి విందున కేగు – కుల బంధువులకు ని – చ్చల నిచ్చు దేవుఁడు ॥పరిశుద్ధి॥

– పురుషోత్తము చౌదరి

## 505 మోక్ష నివాసము

రా –అసావేరి (చాయ : ఇప్పటి నరులారా) తా–త్రిపుట

పరిశుద్ధం పరిశుద్ధం – పరిశుద్ధం బయిన యా = పరమ కానానున – కరుగున దెపుడో ॥పరిశుద్ధం॥

1. పరిశుద్ధమయిన యా – యెరుషలేము పురము – వర పద్మరాగంపు – స్థిర పునాదులతోడ = పరిధవిల్లు సువర్ణ ప్రహరియు గోడలు – నురురత్న – ద్వారంబు – లదిరిగ గల వహహ ॥పరిశుద్ధం॥

[1]సూర్యుఁడు. [2]చంద్రుఁడు. [3]శాంతి. [4]శాశ్వతముగా. [5]శాంతి. [6]స్తోత్రములతో నిండినది. [7]భాగ్యముగలది. [8]ప్రకాశమానమైన.